GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 30 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# బల్దియా కమిషనర్‌గా ఆర్‌వీ కర్ణన్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్‌వీ కర్ణన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల జరిపిన ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా ఆర్‌వీ కర్ణన్ జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమితులయ్యారు. బదిలీపై వెళుతున్న కమిషనర్ ఇలంబర్తి నుంచి కర్ణన్ అధికారికంగా జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలందించిన ఆర్‌వీ కర్ణన్ హైజీన్ ప్రమాణాలను ఉల్లంఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్ క్రీమ్ పార్లర్లు వంటి ఆహార సంస్థలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహించి ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన పెంచారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా కొనసాగిన ఇలంబర్తి తన పదవీ కాలంలో నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగుదలకు పలు కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం ఆయన పురపాలక శాఖ కార్యదర్శి (హెచ్ఎండీఏ పరిధి)గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్, బదిలీపై వెళ్లిన ఇరువురికి ఉద్యోగులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువులో పడి చిన్నారి మృతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆడుకుంటూ వెళ్లి సరూర్‌గర్ చెరువు లో పడి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నెల్లూరు కు చెందిన పాలకుర్తి శ్రీను, భార్య శ్రావణి సరూర్‌నగర్ లోని చెరువుకట్టకు అనుకోని ఉన్న గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నం.14లో నివసిస్తున్నారు. నలుగురు సంతానం కాగా రెండో పాప అభిత (6) సోమవారం మధ్యాహ్నం తల్లి దండ్రులు ఇంటి పక్కన వారితో మాట్లాడుతూ ఉండగా పాప గుడిసె పక్కన గల చెట్టు కింద ఆడుకుంటూ ఉన్నది.

కొద్దిసేపటి తర్వాత పాప అక్కడ కనిపించక పోవడంతో చుట్టూ పక్కల వెతికినా ఆచూకీ లభించక పోవడంతో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళ వారం ఉదయం పాప సరూర్‌నగర్ చెరువులో తేలుతూ కనిపించగా బయటకి తీయగా అప్పటికే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో

# విద్యావంతులే.. గంజాయి స్మగ్లర్లు..!

## అదనపు ఆదాయం కోసం అడ్డదారులు

## డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్ట్ చేసిన హెచ్‌న్యూ విభాగం

## రూ.1.4 కోట్ల విలువచేసే డ్రగ్స్, గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వాళ్లం తా ఉన్నత విద్యావంతులు.. ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, మరొకరు ఐఐటీలో బిటెక్ పూర్తిచేశారు. ఇంకొకరు ఆర్కిటెక్, మరొకరు ఆర్కిటెక్ కాగా.. వీరంతా తమ చదువులకు తగ్గ ఉద్యోగాల్లో ఆదాయం తక్కువగా వస్తుందని ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కారు. ప్రమాదకర హైడ్రోపోనిక్ గంజాయిని సరఫరా చేయడం, అమ్మకాలు చేయడం ద్వారా అధిక ఆదాయం కోసం అర్రులుచాచి చివరకు పోలీసులకు

2లో





**అధికారాల వికేంద్రీకరణ**

**పాతి కోసం నోటీస్ విధానం  సత్వర న్యాయ సేవలు**

**భూ భారతి తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు**

**రైతులకు అండగా.. భూ భారతి చట్టం**

**అక్షాంశాలు, రేఖాంశాలతో పక్కాగా హద్దులు ,భూ పటం.**

**సంగారెడ్డి (క్రైమ్ మిర్రర్):** మంగళవారం వట్ పల్లి, అందోల్ మండల కేంద్రాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, “భూ భారతి చట్టం రైతుల పాలిట భూమి సమస్యలు తీర్చే శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తుంది” అని పేర్కొన్నారు. దఈ చట్టం లో అధికారాల వికేంద్రీకరణ, పౌతి కోసం నోటీస్ విధానం, సత్వర న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చట్టం తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు అని ,భూమికి భూదార్, అక్షాంశాలు రేఖాంశాల తో పక్కగా హద్దులు , భూ పటం ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. రైతులు భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు హక్కులు లేక గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, అందువల్ల రైతులు కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ కలుగుతుందనిపట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు. రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశంలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు లు, రైతుసంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.దశాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

**శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి ...**

వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.

రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం.

జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# విద్యావంతులే.. గంజాయి స్మగ్లర్లు..!

చిక్కారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, టాస్క్‌ఫోర్స్, నల్లకుంట పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్, గంజాయి పట్టుబడ్డాయి. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ కమిషనరేట్ క్రైమ్ విభాగం అడిషనల్ సీపీ విశ్వప్రసాద్విశ్వప్రసాద్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవిఎస్ సుధీంద్రలు మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

తాము నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో రూ. 1. 4కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయిలు పట్టుబడ్డాయని, వినియోగదారులే డ్రగ్స్ పెడ్లర్లుగా మారుతున్నారని విశ్వప్రసాద్ తెలిపారు. ఉన్నత విద్యావంతులు డ్రగ్స్ పెడ్లర్లు, సప్లయిర్స్‌గా మారడం ఆశ్చర్యకరంగా ఉందని, తాము సంపాదించే సంపాదన సరిపోక అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కినట్లు అడిషనల్ సీపీ తెలిపారు. అంతర్రాష్ట్రీయ డ్రగ్ సప్లయర్ మధ్యప్రదేశ్ జబల్పూర్‌కు చెందిన హర్షవర్ధన్ శ్రీవాస్తవ అలియాస్ హర్ష్ పూణెలోని ఆయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి బీఆర్క్ పట్టా పొందారు. ఈసమయంలో అధికంగా డబ్బు అవసరమై తను చేస్తున్న ఆర్కిటెక్చర్ ఇంటర్న్‌షిప్ ఆపేసిన హర్షవర్ధన్ డబ్బు సంపాదన కోసం రెడిట్ కమ్యూనిటీ ద్వారా డ్రెట్ మార్కెట్ నుంచి డ్రగ్స్‌ను ఎలా సేకరించాలి, సరఫరా చేయాలో నేర్చుకున్నాడని విశ్వప్రసాద్ తెలిపారు. హర్షవర్ధన్ ఒక్కరోజే పదిలక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సాక్షన్ యాప్ ద్వారా బదిలీ చేశాడని, డీటీడీసీతో పాటు ఇతర కొరియర్ల ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు.

ఇందులో పోలీసుల కళ్లు కప్పేలా హవాలా ఆపరేటర్స్, క్రిప్టో కరెన్సీ ప్రమేయం ఉందన్నారు. మరో డ్రగ్ పెడ్లర్ చెన్నైకి చెందిన శ్రీనివాసరాహుల్ అలియాస్ రాహుల్ చెన్నైలో ఐటీఎంప్లాయిగా పనిచేస్తున్నాడు. అతనికి గంజాయి తీసుకునే అలవాటు ఉండడంతో కొన్ని రోజుల తర్వాత గంజాయి పెడ్లర్‌మరియు రవాణాదారుగా మారాడని విశ్వప్రసాద్ చెప్పారు. దీంతో అతను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లలో డ్రగ్స్ పెడ్లర్స్‌కు సప్లై చేసేవాడని , స్నాప్‌చాట్, వివిధ యాప్స్ ద్వారా ఎక్కువగా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నాడని పోలీసులు పేర్కొన్నారు. లోకల్ డ్రగ్ పెడ్లర్ అభిషేక్ ఐఐఐటీ రాయ్‌పూర్ నుంచి బిటెక్ కంప్లీట్ చేశాడు. డ్రగ్స్ వాడే క్రమంలో శ్రీనివాసరాహుల్, హర్షవర్ధన్ ద్వారా ఓజీని, మ్యాజిక్ మష్రూమ్స్‌ను ప్రొక్యూర్ చేసి సిగ్నల్ యాప్ ద్వారా వారితో సంప్రదింపులు జరపడం, హవాలా ద్వారా డబ్బులు పంపేవాడని విశ్వప్రసాద్ వెల్లడించారు. ఈక్రమంలో సికింద్రాబాద్‌కు చెందిన ధావల్‌తో పాటు మరికొంత మంది గంజాయి వినియోగదారులకు నేరుగా అభిషేక్ అందించేవారని , అంతేకాకుండా మరో సబ్‌పెడ్లర్ సికింద్రాబాద్‌కు చెందిన అభిషేక్ కుమార్ ద్వారా మరికొందరికి అమ్మేవారని, అభిషేక్ కుమార్ తాను చెన్నై సత్యభామ ఇన్‌స్టిట్యూట్ నుంచి బీఆర్క్ పట్టా పొంది లైసెన్స్‌డ్ ఆర్కిటెక్‌గా పనిచేస్తూ అధిక డబ్బుల కోసం డ్రగ్స్ సప్లై చేసేవాడని విశ్వప్రసాద్ తెలిపారు. ఈ డ్రగ్ పెడ్లర్లంతా ఉన్నత చదువులు చదివి జల్సాలు,ఈజీమనీ కోసం డ్రగ్ పెడ్లర్లుగా మారారని ఆయన చెప్పారు.

# తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు





**పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో చేపట్టిన రైతన్నలు**

**ధాన్యానికి నిప్పంటించిన వైనం**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని రైతులు ఆందోళన బాట పట్టారు. ఆరుగాలం కష్టం చేసి అంతంత మాత్రమే వచ్చిన దిగుబడులు వచ్చిన పంట అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల వద్దకు వెళితే అక్కడ దళారులు క్వింటాలకు 10 నుంచి 14 కిలోలు తరుగు తీసి రైతుల పొట్టగొడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టి నడిరోడ్డుపై ధాన్యం పోసి నిప్పంటించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను ఆదుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని అన్నారు ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారులు మిల్లర్లు తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# రాజీవ్ యువ వికాస స్కీం కు దరఖాస్తు చేసుకున్నవారు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :**గుండాల మండలంలోని వివిధ గ్రామాల యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస స్కీం కి అప్లికేషన్ పెట్టుకున్న యువకులు సంబంధిత అన్ని సర్టిఫికెట్లు వెంటనే సమర్పించాలని గుండాల ఎంపీడీవో దేవేందర్ రావు అన్నారు రాజు యువ వికాస్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఆన్లైన్లో మాత్రం అప్లికేషన్ పెట్టుకుని ఎంపీడీవో కార్యాలయంలో కొంతమంది అప్లికేషన్ ఫామ్ మాత్రమే సబ్మిట్ చేశారు రాజీవ్ యువ వికాస స్కీం కు సంబంధించిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రము, కులం ధ్రువ పత్రము, ట్రాన్స్పోర్ట్ యూనిట్ స్కీం కు అప్లై చేసిన వారు డ్రైవింగ్ లైసెన్స్, అగ్రికల్చర్ యూనిట్ స్కీంకు అప్లై చేసిన వారు పట్టాదారు పాసుబుక్కు సర్టిఫికెట్లను సబ్మిట్ చేయనివారు 30- 4 -2025 రోజున సాయంత్రం ఐదు గంటలకు సంబంధిత పత్రాలు జతపరచుటకు అవకాశం ఉందని ఎవరైనా ఆన్లైన్ అప్లికేషన్ వెనకాల ఈ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయనట్లయితే వెంటనే సంబంధిత ఆఫీసర్ కు కలసి సబ్మిట్ చేయాలని ఎంపీడీవో దేవేందర్ రావు తెలిపారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం...!

**సీసీ కెమెరాలు నేరస్థులకు ఒక హెచ్చరికగా పని చేస్తాయి.**

**మోమిన్ పేట్ పరిధిలో 34 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ...!**

**వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...!**

**ప్రజలకు జవాబుదారీగ సేవలు అందించేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయి...!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ మరింత సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 34 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు నేరస్థులకు ఒక హెచ్చరికగా పనిచేస్తాయని,ఏదైనా నేరం జరిగినప్పుడు,సంఘటన జరిగిన తీరును గుర్తించడానికి,నిందితులను పట్టుకోవడానికి ఇవి అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయని అన్నారు దొంగతనాలు, దోపిడీలు, ఈవ్-టీజింగ్, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలకమైన కూడళ్లు,ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు,సున్నితమైన ప్రదేశాలు, అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోయే మార్గాలను పూర్తిగా కవర్ చేసే విధంగా ఈ 34 సీసీటీవీ కెమెరాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.ఈ కెమెరాలన్నింటినీ నేరుగా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామని,ఇక్కడ నుండి 24గంటలు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఆయన వివరించారు.ఈ కెమెరాల ఏర్పాటుతో ప్రజలలో, ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, పిల్లలలో భద్రతభావం పెరుగుతుందని,రాత్రి వేళల్లో కూడా నిర్భయంగా తిరిగేందుకు ఆస్కారం కలుగుతుందని అన్నారు.ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడం, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించడం సులభతరం అవుతుందని తెలియజేశారు.సీసీటీవీ నిఘా వ్యవస్థ పోలీసుల పనితీరులో



పారదర్శకతను పెంచుతుందని, ప్రజలకు మరింత జవాబుదారీగా సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, "నేను సైతం" స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు,వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,అనుమానాస్పద వ్యక్తులు,సంఘటనల గురించి పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పోలీసు శాఖను ఆధునీకరించడంలో భాగంగా సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని,భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక సాధనాలను అందుబాటులోకి తెచ్చి, ప్రజలకు మెరుగైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,మోమిన్ పేట్ సీఐ వెంకట్,మోమిన్‌పేట్ ఎస్ఐ అరవింద్ఇతర పోలీసు సిబ్బంది,స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక వికాసానికి డాన్స్ దోహదపడుతుంది

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మానసిక శారీరక వికాసానికి డ్యాన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కాంచిపురం మాల్ ఎదురుగా మాలిక్ బైక్ పాయింట్ దగ్గర జె ఎస్ అకాడమీ డాన్స్ మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో వేసవి కాల నృత్య శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాల నుండి కల్వకుర్తి పట్టణంలో ఎంతోమంది నృత్య కళాకారులను తీర్చిదిద్ది వారిని సినీ టీవీ రంగంలో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారని వారన్నారు. విద్యార్థిని విద్యార్థులను యువతి యువకులను శారీరక మానసిక ఉల్లాసం కోసం వారిలో సృజనాత్మకత శక్తిని పోటీ తత్వాన్ని పెంపొందించడం కొరకు వేసవికాలం నూతన శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా పిల్లలు వేసవి సెలవులను వృధా చేయకుండా కలను నేర్చుకోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సూర్య ప్రకాష్ రావు, మధు, శ్రీనివాసులు, ఎజాజ్, శాన్ వాజ్ ఖాన్, బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్, బాబి, సీఐ నాగార్జున, డాక్టర్ శివరాం, ఎంఈఓ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సమాజం లో అన్ని విషయాల మీద స్పందించడం లో రాందేవ్రావు ఆసుపత్రి ముందంజ లో ఉంటుంది

**ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో కదిలించాలని ఆసుపత్రి ఎండీ కల్నల్ కమలాకర్ పిలుపు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :**ఉగ్రవాదాన్ని దేశం నుండి పాలద్రోలాలని, మానవత్వాన్ని పెంపొందించాలని ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో జరిగిన మరణకాండకు నిరసనగా ఆ దమానకాండ లో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం గా రాందేవ్రావు ఆసుపత్రి, కుముదిని దేవి కాలేజ్ అండ్ స్కూల్ అఫ్ నర్సింగ్ సిబ్బంది తమ నిరసన ను శాంతి ర్యాలీ ద్వారా తెలియజేసారు. లక్ష్మి కమలాకర్ జాతీయ జండా ను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ మానవత్వ విలువలను, దేశ భక్తి ని అందరు పెంపొందించుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలను ఎవ్వరు పాల్పడకూడదని ఉగ్రవాదులకు చేతులెత్తి వేడుకుంటున్నాని అన్నారు. ఆసుపత్రి ఎండీ కల్నల్ డా. కామలాకర్ మాట్లాడుతూ దేశ సైనికులకు, దాని రక్షణ వ్యవస్థకు మరిన్ని విశేష అధికారాలు ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదం అనేది దేశానికీ హాని చేస్తుందని, శాంతి భద్రతలను భంగం కలిగిస్తుందని డా. ఛాయా దేవి అన్నారు. దేశంలో భారతీయులందరు ఒకటే అని, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని శిరీష అంబల్ల అన్నారు. ఏ మతం ఐనా హింసను ప్రోత్సాహించారుదని సీఈఓ డా. యోబు అన్నారు. 75 అడుగుల జాతీయ జండాను రాందేవ్రావ్ ఆసుపత్రి సిబ్బంది, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ లో





ఉగ్రవాదుల దాడి కి మృతి చెందిన వారి ఫోటో ల ముందు కాండిల్స్ వెలిగించి మౌనం పాటించారు. ఈ ర్యాలీ లో డాక్టర్లు, అడ్మిన్ స్టాఫ్, నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా ఉచిత మజ్జిగ పంపిణీ

**వేసవిలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం**

**కొండా విజయ్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** వేసవికాలంలో బాటసారులకు మజ్జిగను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని కొండా విజయ్ అన్నారు. దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా కెపిహెచ్బి లోని భాగ్యనగర్ కాలనీలో మంగళవారం రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్‌గా కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అనేది అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మండల మహిళా సమైక్య అధ్యక్షురాలిగా సిలివేరు పద్మ.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల సమైక్య నూతన అధ్యక్షురాలిగా రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిలివేరు పద్మ, కార్యదర్శిగా కుదాభక్షుల్లి గ్రామానికి చెందిన మాదగోని మాదవి, కోశాధికారిగా మర్రిగూడ గ్రామానికి చెందిన సిలివేరు అనూష నియమితులయ్యారు.. గతంలో కొన్ని కారణాల వల్ల విచ్చిన్నమైన ఈ సమాఖ్య మంగళవారం ఏపిఎం వెంకటేశ్వర్లు సమక్షంలో ఎంపిక చేశారు.. ప్రభుత్వ నియమాల అనుగుణంగా ఈ ముగ్గురిని, విఓ ఈసి మెంబర్ ల అభిప్రాయంతోనే ఎంపిక చేసినట్లు ఏపిఎం తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపిక అయిన మహిళా సమాఖ్య లీడర్లు మాట్లాడుతూ, మహిళా సంఘాల అభివృద్ధి కోసం, ప్రభుత్వ నియమాలను పాటిస్తూ, అధికారుల సూచనల ద్వారా మండలంలోని సంఘాలను బలోపేతం చేస్తామని, వారి ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సిసి నర్సింహ, భారతమ్మ, శ్రీశైలం, మండలంలోని మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు..



## కబరస్థాన్ లో బయటపడ్డ పురాతన శాసన వస్తువులు.

**కోదాడ : ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలో గల పాత కబరస్థాన్ లో పురాతన శాసన వస్తువులు బయటపడ్డాయి. ఆ వస్తువులను స్థానికులు రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో వాటిని స్వాధీన చేసుకుని ఈ సందర్భంగా మంగళవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్డిఓ, తహసిల్దార్ ల సమక్షంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కబరస్తాన్ లో మృతి చెందిన వ్యక్తిని ఖననం చేసేందుకు గుంటను తవ్వుతున్న క్రమంలో పురాతనమైన శాసన రాగి వస్తువులు బయటపడ్డాయి. అట్టి వాటిని పురాతన శాఖకు అందించనున్నట్లు తెలిపారు. బయటపడిన శాసనాలు తమిళంలో రాయబడి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, పట్టణ సీఐ శంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు

**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి**

**కోదాడ ఏప్రిల్ 29 ( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి వినలేని కృషిచేసి బలోపేతాన్ని చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్ పాల్వా వెంకటయ్య మాండన్ రేణుక నామ నాగయ్య జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం అయోధ్య ఉపేందర్ రవీందర్ రామకృష్ణ రాములు పోచన్న ప్రసాదు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మంచి నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారం

శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారమని కాబట్టి వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్) పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చడానికి కీ.శే.ఎం.నర్సింహస్వామి (బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్), అలాగే కీ.శే.వడ్ల మోనాచారి (సామాజిక కర్త) పేరిట చలివేంద్రాన్ని ప్రారభించిడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను చేయాలన్నారు. వికారాబాద్ రైల్వే శాఖ ఆఫీసర్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ అన్న పేరిట, వేణేంద్రచారి నాన్న పేరిట ప్రయాణీకుల దాహాన్ని తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ రవిందర్ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ వాళ్ళు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, టీచర్ ఆర్.కళావతి, ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్, కార్తిక్ యాదవ్, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వినయ్ కుమార్ గౌడ్, ధీరజ్, శ్రీశైలం, రైల్వే సిబ్బంధి, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హననాన్ని ఆపాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** చత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపి ఆదివాసీల హననాన్ని నిలిపివేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు మంగళవారం ప్రకటనలో కోరారు.విలువైన ఖనిజ వనరులను దేశ వాణిజ్య సంపదను కార్పొరేట్లతో ఒప్పందాలు చేసుకుని వారికి అప్పజెప్పేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న మావోయిస్టులను అంతం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాలరాస్తూ పెసా చట్టంలోని 1/70 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ ఆదివాసీలను హననం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీల రాజ్యాంగ హక్కులను కాపాడాలని వారి సంక్షేమం దృష్ట్యా ఇరుపక్షాలు శాంతిని పాటించి మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరపాలని కోరారు.

# యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలి

## కోట రమేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కామ్రేడ్ మల్లం యాదయ్య 29వ వర్ధంతి సందర్భంగా డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను డి వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లం యాదయ్య ప్రజాతంత్ర ఉద్యమంలో పనిచేస్తున్న క్రమంలో మరణించారు, వారి కుమారుడు మల్లం మహేష్ విద్యార్థి దశ నుండి ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ సంఘం లో విద్యార్థి, యువజన సమస్యలపై పనిచేస్తు సమాజ మార్పుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి మరియు ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపి వాటిని అరికట్టాలి అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ లో లక్షలు పోగట్టుకొని అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను నిషేదించాలి, వాటిని ప్రమోషన్ చేసే వారిపై చర్య తీసుకోవాలన్నారు. డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఐపీల్ సందర్భంగా జరిగే బెట్టింగ్ లను నిషేదించాలన్నారు. డి వై ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, డి వై ఎఫ్ ఐ మాజీ డివిజన్ నాయకులు దేశబోయిన నర్సింహా అరూరి నర్సింహా ఆడెపు రమేష్ ఎస్ ఎఫ్ ఐ డివిజన్ నాయకులు గోలి సాయికిరణ్ డి వై ఎఫ్ ఐ గ్రామ శాఖ అధ్యక్షులు అరూరి పవన్, కార్యదర్శి మేడి మనోజ్ సిపిఎం నాయకులు నాతి వెంకటరమయ్య, సురకంటి మోహన్ రెడ్డి ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ గ్రామ నాయకులు నూతనకంటి లింగస్వామి,గుర్రం అరుణ్, కూరాకుల శివ శంకర్,రోహిత్, మధు,స్వామి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ మెడికల్ %ు% పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్-1) రాష్ట్ర ఎక్సిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం యునియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి అద్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా దేశంలో అత్యంత బాధాకరమైన పెహల్గాం దుర్ఘటనలో అసువులు బాసిన సోదరులకు రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, సమావేశంలో పాల్గొన్న నాయకులు ఉగ్రదాడిని ముక్తఖంఠంతో ఖండించారు. భారత ప్రభుత్వం ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతంకాకుండా తగు చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షించాలని కోరారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా? అన్నప్రసన్న పట్ల జరిగిన సంఘటనలపై సమావేశం దిగ్ర్భాంతిని వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మీద జరిగిన దాడిగా పరిగణించి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆరోగ్య శాఖామాత్యులు తక్షణం స్పందించి బాధ్యులను ఖఠినంగా శిక్షించాలని, వైద్య ఆరోగ్య శాఖలో క్రిందినుండి పై వరకు ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులకు మనోధైర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలో పనిచేస్తున్న హెచ్-1 యూనియన్ నాయకులు, కార్యకర్తల పట్ల కక్ష్యసాధింపు చర్యలను సమావేశం ఖండించింది. జిల్లా వైద్యాధికారి నిరంకుశ విధానాలను అధారాలతో పై అధికారుల దృష్టికి తీసుకొనిపోయి చర్యలకు డిమాండ్ చెయ్యాలని సమావేశం తీర్మానించింది. ఏబిఏఎస్ అటెండెన్స్ విధానం ఫీల్డ్ సిబ్బంది ఎగ్జిక్యూటివ్ విధులకు ఎంతమాత్రం సరిపడేదికాదని, ఖమ్మం జిల్లాలో ప్రయోగాత్మకంగా చెపట్టిన సందర్భంలో ఈ విధానం ఫెయిల్ అయిందని, అధికారులు చెబుతున్నట్లు అక్కడ విజయవంతం కాలేదన్నారు. కావున ఈ విధానాన్ని ఉపసంహకించుకోవాలని డిమాండ్ చేశారు. %+ూ.వీం.చీశీ%.142 వైద్య ఆరోగ్య శాఖలో అమలు చేయాలని భావించినట్లైతే సంఘాలతో పంప్రదించి తగు సలహాలు, సూచనలతోనే చేయాలని, ఉద్యోగులకు నష్టం జరిగే విధానాలను తప్పకుండా వ్యతిరేకిస్థామని అధికారులకు తెలిపారు. డిపిహెచ్ మరియు ఎఫ్ డబ్ల్యూ పరిధిలోని అన్ని క్యాడర్ల సీనియారిటీ లిస్టులు తప్పుల తడకలని, ఈ లిస్టులలో చనిపోయినవారు, ఇప్పటికే ఆ క్యాడర్లో ప్రమోషన్ పొందిన వారు, లేదా రిటైర్డ్ వారి పేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయకుండా ఉద్యోగాలను అయోమయంలో ఉంచుతున్నారని పలువురు అక్షేపించారు. గత సెప్టెంబర్లో ప్రారంభమైన ప్రమోషన్ ఫ్యానల్ సంవత్సరం ఆగష్టులో మరో నాలుగు నెలల్లో ముగుస్తున్నా ప్రమోషన్స్ ప్రక్రియ మొదలుకాకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో కాంటింజెంట్ వర్కర్ల జీతాల సమస్యల పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటింజెంట్ వర్కర్ల కు కనీసం 10వేల జీతం, ఉద్యోగ బదిలీ వెసులుబాటు కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖలో అధికారం అంతా రాష్ట్ర కేంద్రంలో కేంద్రీకృమైందని, అందువల్ల చివరి క్యాడర్ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం దొరకని పరిస్థితులు నెలకొన్యాయని అవేదన వ్యక్తం చేశారు.

# కలెక్టర్ కార్యాలయం ముట్టడి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముందస్తు అరెస్ట్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మిర్యాలగూడ:** బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 4,000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య కలెక్టర్ కార్యాలయం ముట్టడి కి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ని మంగళవారం మిర్యాలగూడలోనీ ఆయన నివాసంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పీజీ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు ప్రభుత్వం పై ఆధారపడి చదువుతున్న సందర్భంలో నేటికీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నందుకు నిరసనగా నేడు బిసి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడికి వెళ్లకుండా పోలీసులతో అణచివేత కుట్రకు ప్రభుత్వం పూనుకోవడం బాధాకరమని ఆయన అన్నారు. విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులేయాలని ఆయన అన్నారు..



## సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : సబిత ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్ ):** వరంగల్ ఎల్కతుర్తి లోని సభను పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం మీర్పేట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గంలోని నాయకులతో కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని విని ప్రజలందరూ ఎంతో సంతోషించారని, ప్రభుత్వము ఎన్ని ఇబ్బందుల గురిచేసిన సభ ఎంతో విజయవంతమైందని అన్నారు. కెసిఆర్ సభలో కార్యకర్తలందరికీ భరోసా ఇచ్చారని అన్నారు. ఈ మూడేళ్లు ప్రజల పక్షాన పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దామని తెలిపారు. మన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలే ప్రజలకు అందుతున్నాయని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. మంచి పని చేసే వారికి భగవంతుడు ఎప్పుడూ సహకరిస్తాడని, అందుకే సభ జరిగేనాడు చల్లని వాతావరణం ఉందని అన్నారు. మన పార్టీ అని కమిట్మెంట్ తో కార్యకర్తలు పని చేసి సభను సక్సెస్ చేశారని అన్నారు. వాళ్ల పార్టీ వాళ్లే ముఖ్యమంత్రి పేరుని మర్చిపోతున్నారని అన్నారు. నక్సలైట్ల సమస్యపై కూడా కేసీఆర్ సభలో ప్రస్తావించడంతో ప్రభుత్వంలో కూడా కదలిక వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు ఏమయ్యా అని ప్రశ్నిస్తే కూడా సమాధానాలు చెప్పే స్థితిలో మంత్రులు, నాయకులు లేరనే అన్నారు.



## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ..

- టీడీపీ సీనియర్ నాయకులు కుందారపు యాదయ్య.



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** సామాన్యులను చైతన్య వంతులను చేసి చట్టసభలలో అధికారం కలిపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ సీనియర్ నాయకులు కుందారపు యాదయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులకు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. 5 లక్షల ప్రథమ బీమా అమలు చేసి టిడిపి కుటుంబాలకు అండగా నిలిచిన పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు, కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి, నాయకులు బోల్లెపల్లి భగవంతయ్య, ముత్యాల బిక్షపతి,బొడిగే నర్సింహ,ఉదరి చిన్న,దుబ్బాక స్వామి,మొగుదాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజల మోటార్లను జప్తు చేయవద్దు

- వాటర్ వర్క్ మేనేజర్ కు వినతి పత్రం అందించిన తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ బస్తీలలో పేద ప్రజల ఇళ్ళలో వాటర్ మోటార్ల జప్తును నిలిపివేయాలని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్, వడ్డెర బస్తీ, భరత్ నగర్ ఈ డబుల్ ఎస్, చైతన్య బస్తీ, మూసాపేట్ ఓల్డ్ విలేజ్ లో ప్రజలు కేవలం హెచ్ఎమ్డబ్ల్యూఎస్ %డ% ఎస్ బి ద్వారా సరఫరా అయ్యే నీటి మీదనే ఆధారపడి ఉంటారని, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ %డ% ఎస్ బి సరఫరా చేసే నీరు ప్రెషర్ లేని కారణం చేత ప్రజలు మోటార్లు బిగించాల్సిన పరిస్థితి నెలకొన్నదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు సజావుగా నీటి లభ్యత పొందారని, ఏనాడూ ఈ సమస్య రాలేదని, మోటార్లు జప్తు చేయాల్సిన అవసరం రాలేదని అన్నారు. కేవలం ఇప్పుడే ఎందుకు ఈ సమస్య వచ్చిందో తెలుసుకొని ప్రెషర్ పెంచే విషయం ఆలోచించి ప్రెషర్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాని పేద ప్రజల మోటార్లు జప్తు చేయవద్దని పేద ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిగె తుకారాం, నరేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు

- నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలి
- ఖమ్మం ఎంపీ కాంటెస్ట్డ్ అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని నిజమైన పేద లబ్ధిదారులకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించాలని ఖమ్మం ఎంపీ కాంటెస్ట్డ్ అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని మండలాలు గ్రామాలలో అర్హతలు లేకున్నా కాంగ్రెస్ నాయకులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. అర్హులకు న్యాయం జరగకుంటే నిరాహార దీక్షకు సిద్ధమని తెలిపారు.

# నర్సాపూర్ లో కింగ్ ఫిషర్ బీర్ల కృతిమ కొరత

- బెల్టు షాపుల్లో ఫుల్ స్టాక్..! వైన్ షాపుల్లో నో స్టాక్..!
- బెల్టు షాపులకి అమ్మి కృత్రిమ కొరత సృష్టిస్తున్నా వైన్ షాప్ యజమానులు
- బెల్టు షాపుల్లో రూ.20 నుండి రూ.30 వరకు అదనంగా వసూల్లు
- పట్టించుకోని ఆబ్కారీ అధికారులు..! ఇష్టారాజ్యంగా యజమానులు..!
- తెలంగాణ రాష్ట్రంలో కింగ్ ఫిషర్ బీర్లు 60 నుండి 70 శాతం సేల్స్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 29:** భానుడి భగ భగల నుండి కొద్ది సేపు సేద తిరుదామని వైన్ షాపు దగ్గరికి వెలితే మందు బాబులకు చేదు అనుభవం ఎదురవుతున్నది. వేసవి కాలం ఎండ తాకిడికి చల్లని బీరు వేసి ఒక కునుకు తీద్దామంటే వైన్ షాపు ల యజమానులు తమకు ఇష్టమైన కింగ్ ఫిషర్ బీరుని బెల్టు షాపులకి అమ్మి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మందు బాబులు ఆరోపిస్తున్నారు. దీంతో చేసేది లేక బీరు ప్రియులు ఉసురుమంటున్నారు. ఇష్టం లేకున్నా ఇతర బీర్లు కొని సేద తీరుతున్నారు. పసలేని పనికి మాలిన బీర్లు అమ్ముతు రెండు రకాలుగా వైన్ షాపుల యజమానులు కాసులు సంపాదిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కింగ్ ఫిషర్ బీర్లు 60 నుండి 70 శాతం అమ్ముడు పోతున్నట్లు అధికారిక లెక్కలు చెపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బెల్టు షాపుల్లో రూ.180 ఉన్న లైట్ బీరు రూ. 200 నుండి రూ.210 వరకు అమ్ముతున్నారు. అంటే ఒక బీరు నుండి రూ.20 నుండి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో కొంత మంది బీర్ల ప్రియులు ఎందుకు స్టాక్ లేదని ప్రశ్నిస్తే కొంత మంది అమ్మకం దారులు స్టాక్ రావడం లేదని, మరికొంత అమ్మకం దారులు కొంటె కొనండి లేదంటే ఊరుకొండని దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మరికొంత మంది అయితే గొడవలకు కూడ దిగుతున్నారంటే వైన్ షాపుల యజమానులు వినియోగదారుల పై ఎంత దురుసు తనం పాటిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంకా కొన్ని వైన్ షాపుల్లో అయితే వాటర్ బాటిల్లు నాసిరకం వి అమ్ముతున్నారు. వాటర్ ప్యాకెట్లు అయితే మరి గోరంగా ఎక్స్పైరి డేట్ లేకుండా అమ్ముతున్నారు. ప్రతి రోజు కూలి




నాలి చేసే పేదలు ఒక 90 ఎమ్ ఎల్ మందు కొని ఒక వాటర్ ప్యాకెట్ కొని కలుపుకొని తాగుతారు. ఈ కల్తీ వాటర్ వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. డబ్బులు పెట్టి అనారోగ్యాన్ని కొంటున్నారంటే అతిశయోక్తి కాదేమో. ఈ కల్తీ నీరు, కల్తీ మందుల వల్ల, కొత్త కొత్త రకం బీర్లు తాగడం వల్ల ప్రజల లివర్ పాడయి పచ్చ కామర్ల రోగాల బారిన పడి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఆబ్కారీ అధికారులు మాత్రం ఆఫీస్ ను అంటి పెట్టుకొని వేసవి తాపం తీర్చుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇక మందు ప్రియులకు కింగ్ ఫిషర్ బీర్లను అందుబాటులో ఉంచాలని బీర్ల ప్రియులు కోరుతున్నారు. ఆబ్కారీ సిఐ వివరణ: నర్సాపూర్ పట్టణంలో లో కింగ్ ఫిషర్ బీర్ల కృతిమ కొరత పై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆబ్కారీ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించగా సిఐ అందుబాటులో లేరు.

# ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

- బిఆర్ఎస్ యువజన నాయకులు రాచకొండ గిరి

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని బిఆర్ఎస్ యువజన నాయకులు రాచకొండ గిరి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని తప్పుడు మాటలు చెప్పి వ్యవసాయ కూలీలను ఇప్పటివరకు గుర్తించలేకపోవడం బాధ కరమన్నారు. పేద ప్రజలకు అధికారం కోసం ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మభ్యపెట్టి ఇందిరమ్మ పథకాన్ని నెరవేర్చలేక గత ప్రభుత్వం పై విమర్శలతో కాలం గడుపుతున్నారు. గత ప్రభుత్వం లో మంజూరైన సిసి రోడ్లను మునుగోడు నియోజకవర్గంలో ఉపయోగించుకొని కాంగ్రెస్ ప్రభుత్వమే నిధులను కేటాయించిందని గొప్పలు



చెప్పుకుంటూ పాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలంతా అన్ని గమనిస్తూనే ఉన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం, యువజన నాయకులు కొప్పు రామకృష్ణ, సంధ శ్రీకాంత్, గుండమల్ల కిరణ్, మహిళా మండల నాయకురాలు చింతకింది ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 10 వేలు ఆర్థిక సాయం అందించిన : మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ గ్రామపంచాయతీ పరిధిలోని మూడుగుడిసెల తండా కు చెందిన నేనావత్ జగన్ నాయక్ జీజి దంపతుల కుమార్తె శాంతి వివాహానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ 10,000. వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా మంగళవారం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేనావత్ జగన్ నాయక్ మాట్లాడుతూ నిరుపేద గిరిజన ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచినందుకు



కర్నె ప్రభాకర్ కి ఎల్లప్పుడూ కృతజ్ఞత భావంతో ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తె లి య ం జే శా ర ు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, నాయకులు ఉప్పల శ్రీనివాస్, రాసాల వెంకటేష్, గుండమల్ల సతీష్, శికిలమెట్ల ప్రభాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు వెంకులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో హోం శాఖ విద్య, మైనారిటీ శాఖలకు వెంటనే మంత్రులను నియమించాలి

- పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తెలంగాణ ప్రభుత్వానికి విన్నపం



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్రంలో హోం శాఖ విద్యాశాఖ మైనారిటీ శాఖలకు వెంటనే మంత్రులను నియమించాలని పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తెలంగాణ ప్రభుత్వానికి విన్నపం చేశారు. మంత్రులు లేకపోవడం వలన పాలన మైనార్టీ శాఖలో సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందడం లేదన్నారు. మంత్రి వర్గంలో ముస్లిం సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో హోంశాఖ విద్యాశాఖ మైనారిటీ శాఖ సంబంధిత మంత్రులను వెంటనే బత్తి చేయాలంటే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తహశీల్దార్ కృష్ణా నాయక్‌కు వినతి పత్రం అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ధాన్యం కొనుగోలు లారీలకు అదనంగా రైతుల పై వేసే వెయిటింగ్ చార్జీలను వసూలు చేయవద్దు అని సిపిఎం, రైతు సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహా లు డిమాండ్ చేశారు. చిట్యాల మండల తహశీల్దార్ కృష్ణా నాయక్ కు మంగళవారం నాడు ఈ మేరకు వారు వినతి పత్రం అందజేశారు. రైస్ మిల్లర్లకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం సరిపోవడం వల్ల అదనంగా దిగుమతి చేసుకోలేమని, మిల్లు యజమానులు చెప్పటం తో మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపకపోవటంతో రైతులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడెం ఇతర ప్రాంతాలకు ధాన్యం బస్తాలు పంపకుండా ఇక్కడే కొనుగోలు చేసి రైతులకు సహకారం అందించాలని కోరారు. వినతి పత్రం తీసుకున్న తహశీల్దార్ కృష్ణా నాయక్ కలెక్టర్ దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, వడ్డగాని మహేష్ గుండాల యాదయ్య, పల్లపు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైవే విస్తరణ పనులు ఆగాయి

**- బిఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిర్లక్ష్య వైఫల్యంతోనే హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయని బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బీజాపూర్ హైదరాబాద్ నేషనల్ హైవే పనులు ఆగిపోయాయని మండిపడ్డారు. ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్ట్, ఈఏసి రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో రోడ్డు పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎంతోమంది ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పినవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు విస్తరణకు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలని రోడ్డు విస్తరణ పనులకు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, శేరి రాజు, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మహేందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేష్, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, పామేన రాజ్ కుమార్ గౌడ్, మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్, రాఘువేందర్, ఆసిఫ్, సుదర్శన్, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మహిళా అదృశ్యం

**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని గుల్షన్ కాలనీకి చెందిన మహిళా ఆదృశ్యం నరసింహారెడ్డి మంగళవారం ఉదయం 7:30 అతను వాకింగ్ కి బయటకు వెళ్లాడు, వాకింగ్ పూర్తి చేసుకోని ఇంటికి వచ్చేసరికి 8:30 అతని భార్య ఇంద్రపతి అరుంధతి వయస్సు 50 సంవత్సరాలు ఇంట్లో కనిపించడం లేదు అని చోట్ల వెతికాడు, తనకు తెలిసిన కుటుంబ సభ్యుల దగ్గర లేకపోవడంతో, కొన్ని రోజులుగా తన భార్య అరోగ్యం బాగాలేదని, కుటుంబ సమస్యల కారణంగా నిరాశ చెంది ఇల్లు వదిలి ఉండవచ్చని ఫిర్యాదు దారుడు తెలిపారు. నరసింహారెడ్డి, పోలీస్ వారికి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు, మొయినాబాద్ పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

## ప్రైవేటు పాఠశాలలకు దిట్టుగా గవర్నమెంట్ పాఠశాలలే ముద్దు

**చిన్నకోడూర్, (క్రైమ్ మిర్రర్):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా గవర్నమెంట్ పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యార్థులకు హాలిడేస్ ఇచ్చిన సందర్భంగా ఎండలోనే తిరుగువద్దని సమ్మర్ క్లాసులు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువుతో పాటు .ఆటలు .పాటలు. నిర్వహిస్తున్నమని ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి శ్రీనివాస్. డాన్స్ మాస్టర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐహెచ్ఎం వార్షిక అవార్డుల వేడుక

**శేరిలింగంపల్లి,(క్రైమ్ మిర్రర్):** ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) 2024-25 విద్యా సంవత్సరానికి వార్షిక అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ ఇనిస్టిట్యూట్ కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖకు చెందినది. ఈ వేడుకలో ముందుగా జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పహల్గాం దాడిలో మృతి చెందిన వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులు సంస్థ 39వ వార్షిక పత్రిక 'కాకిల్' ను ఆవిష్కరించారు. ఈ సంచికను 'ఆహారం, ఆధ్యాత్మికత' అనే అంశంపై రూపొందించారు. ఈ సంచికలో విద్యార్థుల సృజనాత్మకత, వార్షిక విజయాలు, ముఖ్య ఘట్టాలను పొందుపరచారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు ప్రద్యుమ్న కృష్ణ దాస్ మాట్లాడుతూ వృత్తిగత, వ్యక్తిగత జీవితంలో సమతుల్యతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆతిథ్య రంగంలో భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడానికి నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు మాట్లాడుతూ ఈ ఇనిస్టిట్యూట్ తన కుమారుడి జీవితాన్ని ఎంతగానో మార్చిందన్నారు. ఈ రంగం ఎంతగా ప్రభావం చూపగలదో అర్థం అయిందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఏటీఎస్ అధ్యక్షుడు, ఐహెచ్సీఎల్ డైరెక్టర్, తాజ్ కృష్ణ జీఎం పంకజ్ సంపత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆతిథ్య రంగంలో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలో ఉన్న ప్రఖ్యాత వ్యక్తులను కలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఐటీసీ కాకతీయ జనరల్ మేనేజర్ అభిషేక్ మీనన్ మాట్లాడుతూ కింది స్థాయిలో ఉద్యోగం సంపాదించి అదే ఐటీసీలో జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగానన్నారు. ఈ ప్రయాణం ఎంతో ఉత్తేజాన్ని




ఇచ్చిందన్నారు. ప్రతి రోజు కిక్ ఇస్తుందన్నారు. యమునా రంగారావు ట్రోఫీ ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్ లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. విజేతలకు యమునా రంగారావు స్వయంగా అవార్డులు అందించారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు. ఇంటర్ కాలేజియేట్ ఫ్లవర్ అరేంజ్‌మెంట్ పోటీలో విజేతలకు సత్కారం జరిగింది. వీరి సృజనాత్మకత, ప్రతిభకు వేదికపై ఘనంగా అభినందనలు లభించాయి. ఈ పోటీలో ప్రొఫెషనల్ కేటగిరీలో పాల్గొన్న డాల్ఫిన్ హోటల్స్ విజేతగా నిలిచింది. రిట్జ్ కార్టన్, నేపల్స్ లో ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను సన్మానించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ హోటల్ సంస్థలలో మేనేజ్‌మెంట్ ట్రైనీలుగా ఎంపికైన 60 మందికి పైగా విద్యార్థులు, క్యూఎస్ఆర్, ఎఫ్ఎంసీజీ, ఫ్యాషన్ %డ% జ్యువెలరీ రిటైల్, కో-వర్కింగ్ స్పేసెస్, ఎయిర్‌పోర్ట్ అవుట్‌లెట్లు, హోటల్ అగ్రిగేటర్లు, కార్పొరేట్ క్యాటరింగ్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగాలు పొందిన 100 మందికి పైగా విద్యార్థులను ఈ వేడుకలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హోటల్ అబోడ్ గ్రూప్ జనరల్ మేనేజర్ శైలేష్ మాథుర్, తాజ్ కృష్ణ, తాజ్ డెక్కన్ హెచ్ఆర్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇందుకొరి, ఐటీసీ కాకతీయ ఎల్%డ%డీ మేనేజర్ ఆర్నాల్డ్ లోబో, చెన్నై అమృత ప్రిన్సిపాల్ టీ చంద్రమోహన్, చెన్నై అమృత ఫ్యాకల్టీ (ఐహెచ్ఎం పూర్వ విద్యార్థి) కారుణ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం తో భూ సమస్యలన్నీ పరిష్కారం..

**నారాయణఖేడ్:(క్రైమ్ మిర్రర్):** భూ భారతి చట్టం తో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, పేద రైతులకు ఒక వరం లాంటిదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఎంతో ప్రతిష్టకంగా తీసుకొచ్చిన భూభారత చట్టం భూమి హక్కుల రికార్డు అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి. మాధురి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది న్నారు. భూ భారతి కొత్త ఆర్ ఓఆర్ చట్టంపై జిల్లాలో అవగాహన సదస్సులో నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ధరణిలో అనేక లేని వెసులుబాటును నూతన చట్టం భూ భారతిలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ చట్టంలోని అంశాలను సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరైనా న్యాయ సాయం అవసరమైతే ఉచిత న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని మా మార్పులు చేర్పుల అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతుల సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చట్టం తెచ్చుమని తెలిపారు. ఆధార్ తరహా లో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో భూ ఆధార్ కార్డు తీసుకొస్తామని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మేరకు రైతులు విజ్ఞప్తుల




మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మార్పులు చేర్పులు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు. పొరపాట్లకు తావు లేకుండా భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాగల్ గిద్ధ మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుంచి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుంచి కబ్జాలకు పాల్పడ్డారని, అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు.